


ఆకలి తీరేనా? —ఫొటో : కె. ఎ. రామచంద్రమూర్తి, దాచేరావ

## ★ షాక్ ★

విశ్వనాథం మాట్లాడకుండా జేబులో చెయ్యిపెట్టి ఆ పదిరూపాయినోట్లు బయటకు తీశాడు అది సత్యానికి అందిస్తూ "వందరూపాయలు. ఇవి నీవే తీసుకో." అన్నాడు.

సత్యం ఎంతో ఆశ్చర్యపోయాడు. "నావా!"

"అవును నీవే నేను నీకు చాలా ద్రోహం చేశాను. వందరూపాయలు నాకు మళ్ళా కావడలేదు. నేనే నీకు తెచ్చాను. నీ డబ్బు మళ్ళీ తీసుకో"

సత్యం తీసుకోలేదు. "నాకేం అర్థం కాకుండా వుంది. అసలువిషయం చెబుతే?" అన్నాడు.

"నన్ను క్షమిస్తావా?"

"క్షమించేందుకు నేనెవర్ని?"

విశ్వనాథం చెప్పటం మొదలు పెట్టాడు.

"నా ఉద్యోగం ఏమిటో నీకు తెలుసుగా. ఆఫీసులో డబ్బు విషయమంతా నా చేతులమీంచే జరగాలి. బుద్ధి గడ్డితిని ఆఫీసు డబ్బులోంచి ఒక వందరూపాయలు తీసి యింట్లోకి వాడేశాను. అది లెక్కల్లోకి వచ్చింది. నీకోవిషయం చెప్పవలసింది మరునాటికల్లా ఆ డబ్బు కట్టి వేయకపోతే ఉద్యోగం పూడిపోయేపరిస్థితి ఏర్పడింది? ఉద్యోగంపోతే నాగతి ఏమవుతుంది? అందుకని వందరూపాయలు పుట్టాల్సి. ఎంత మందినో అడిగాను. లాభం లేకపోయింది. నీతో వున్న విషయం చెబితే ఎట్లా? ఇటువంటివ్యవహారాలంటే నువ్వు ఉండిపడ కావు నేనంటే నీకు ఏవగింపు కలుగుతుంది. మనస్నేహానికే భంగం వాటిల్లవచ్చు. నీకుతి మురుపు ఒకసారిగా తీసుకున్నాను అలా నాటకం ఆడాను నువ్వు రూములో పడిపోయావు"

సత్యం ముఖం చూస్తూ చూస్తుండగానే ఎర్రబారింది. "అయితే యిప్పుడు?" అని అడిగాడు.

"ఆతర్వాత నేను చాలా విచారించాను. నీకు ఎంతో ద్రోహం చేసినట్టు బాధ పడ్డాను. ఉన్నవిషయం నీకు చెప్పిందే లేదు. ఇవాళ ఒకటో తారీఖు. నాజీతం వందరూపాయలూ వచ్చింది అవి నీకు యిచ్చేద్దామని తెచ్చాను తీసుకుని నన్ను క్షమించు అంటూ సత్యం చేతులు పట్టుకోబోయాడు.

సత్యం విదిలించుకుని నిలబడ్డాడు. అతని కళ్ళు ఎర్రబారాయి.

"ఆఖరికి యిదన్నమాట నువ్వుచేసింది. నీవని మాటల పడేటందుకు యింత నీచానికి తలపెట్టావన్నమాట. అసలు విషయం చెబితే నేనేమంటానో అని జడిసి యింత ఘోరమైన అబద్ధానికి పూనుకున్నావు ప్రతిమనిషికీ ఒక వ్యక్తిత్వం, మనస్సు అనేవి వుంటాయని తెలుసునా? మన స్నేహానికి భంగం వస్తుందని భయపడి శాశ్వతంగా భంగంవచ్చే పనిని చేశావు. నువ్వన్న మాటలవల్ల నన్ను, నా వ్యక్తిత్వాన్ని నేను హాసం చేసుకున్నాను. నామీద నాకే అసహ్యం కలిగింది. రెండు సంవత్సరాల క్రితం నువ్వు నాకు డబ్బు యిచ్చినట్లూ, నేను నీకు యివ్వటం మరిచిపోయినట్లూ ఆ దృశ్యాలన్నీ మనసులో ఏర్పరచుకున్నాను. అంటే నీమీద నాకున్న నమ్మకం నన్నలా చేయించింది. ఆ నమ్మకాన్ని నువ్వే నాశనం చేసుకున్నావన్నమాట. నాముందు మళ్ళీ యిలా వచ్చి మాట్లాడుతున్నందుకు సిగ్గు వెయ్యటలేదూ? పైగా వంద రూపాయలు నాకిద్దామని వచ్చావా? ఆ డబ్బు నువ్వే పట్టుకుపో. దాంతోపాటు మన యిద్దరి మధ్యా వున్న స్నేహాన్నీ సంబంధ బాంధవ్యాల్నీ తీసుకుపో నాతో మాట్లాడేందుకు ప్రయత్నించకు."

సత్యం యిది మాట్లాడుతున్నంతసేపూ విశ్వనాథం తల ఎత్తలేదు. తర్వాత సత్యం కోపంలోంచి తేరుకుని తల ఎత్తిచూసాక విశ్వనాథం అక్కడలేడు. ★